జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమం

- అభివృద్ధి పథంలో రాష్ట్రం
- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకూటి చందు
- 65వ వార్డులో పాదయాత్రకు శ్రీకారం
- అడుగడుగునా జన నీరాజనం


సత్తెమ్మ తల్లి గుడి నుంచి పాదయాత్రను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకూటి చందు


వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఉరుకూటి చందు

పెదగంట్యాడ: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయని వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు (చందు) అన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తూ, వారి జీవన ప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ 65వ వార్డు పరిధిలో శనివారం ఆయన పాదయాత్రను ప్రారంభించారు. ముందుగా రాజీవ్‌మార్గ్‌లోని సత్తెమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

జన నీరాజనం

చందు పాదయాత్రకు జనం నీరాజనం పలికారు. పార్టీ నాయకులు తరలివచ్చి, అడుగు కలిపి ముందుకు సాగారు. మహిళలు అడుగడుగునా మంగళ హారతులు పట్టారు. పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న స్వరాజ్యం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడంతో పాటు ప్రతి ఇంటా వెలుగులు పంచుతున్నారన్నారు. కులమత రాజకీయాలకు తావులేకుండా పారదర్శక పాలన అందిస్తున్నారని తెలిపారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రతి గడపలోనూ జనం జేజేలు పలుకుతున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తామంటూ ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొడ్డు నర్సింహపాత్రుడు, రాజాన రామారావు, మహ్మద్ ఇమ్రాన్, నాయకులు గుడివాడ లతీష్, జి.మహాలక్ష్మినాయుడు, అప్పికొండ మహాలక్ష్మినాయుడు, దొడ్డి రమణ, సిరట్ల వాసు, యువశ్రీ, ప్రమీల, రెడ్డి జగన్నాథం, కొయ్య భారతి, ప్రగడ వేణు, బొడ్డ గోవింద్, దాడి సూకరాజు, షౌకత్ ఆలీ, రంబ నారాయణమూర్తి, చిత్రాడ వెంకటరమణ, ఎన్నేటి రమణ, మార్పు శేషు, మంత్రి శంకరనారాయణ, మాటూరు శ్రీను, మద్దాల అప్పారావు, పెదిరెడ్ల ఈశ్వరరావు, కల్పన, నాగిశెట్టి శ్రీను, మంజుల, లక్ష్మీ, పిట్టా ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పేదలకు కుట్టుమిషన్ల పంపిణీ


కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

గాజువాక: స్థానిక సీఎల్‌సీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పలువురు పేద మహిళలకు కుట్టు మిషన్లు, నిత్యావసర సరకులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎల్‌సీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ చైర్మన్ బిషప్ మహంతి మాట్లాడుతూ పేద మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలన్న ఉద్దేశంతో తాము ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఈ మిషన్లు పొందినవారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రయత్నించాలన్నారు. తాము నిరంతరం పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్‌లోనూ వాటిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఎల్‌సీ నిర్వాహకులు ఆల్‌ఫ్రెడ్ మహంతి, మెర్సీ మహంతి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


వెలమ వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్లు వంశీరెడ్డి, నర్సింహపాత్రుడు

పెదగంట్యాడ: సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో యువజన, స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుండాలని 74, 65 వార్డుల కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, బొడ్డు నర్సింహపాత్రుడు అన్నారు. 74వ వార్డు దయాల్‌నగర్‌లో వెలమ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడారు. సేవా సంఘాలు నిత్యం ప్రజల్లో ఉంటూ వారిని చైతన్య పరిచే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం వెలమ సంఘం వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్.వై.నాయుడు, బొడ్డు కృష్ణ, రెడ్డి కృష్ణ, మండల రవి, ఆదిరెడ్డి సురేష్, అనంత్ పాల్గొన్నారు.

బీసీ సామాజిక సభ చైతన్య యాత్ర

గాజువాక : బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 7న విశాఖలో నిర్వహించనున్న బీసీ సామాజిక సభ సందర్భంగా గాజువాకలో చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ యాత్రను ఆ పార్టీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు పాతకర్ణవానిపాలెంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,ఎంపీ జీవీఎల్ నర్సింహారావు సహా పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామ స్వామి, ప్రసాద్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత వివేకానంద


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో రామారావు

అగనంపూడి: నేటి తరానికి స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రదాత అని సంస్కార భారతి సంస్థ కన్వీనర్ కొండపల్లి రామారావు అన్నారు. ఆయన అడుగు జాడల్లో యువత నడిస్తే దేశ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో కీర్తి పతాక ఎగరవేస్తుందన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకుని 85వ వార్డు ఫార్మాసిటీ నిర్వాసిత కాలనీ లేమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రత్నకుమారి, ప్రజా సంఘాల నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, కిడిమి హనుమంతురావు, మామిడి శ్రీను, స్టాఫ్ ఇన్‌చార్జ్ టి.వెంకటరావు పాల్గొన్నారు.

గణనాయకుడికి తొలి పూజ


వినాయక ఆలయం వద్ద ఉరుకూటి చందుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త ఉరుకూటి రామచంద్రరావు (చందు) పంచవటిలోని వినాయకుడి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రచార పాదయాత్ర ప్రారంభానికి ముందుగా ఆయన గణనాయకుడిని దర్శించుకున్నారు. 68వ వార్డు పంచవటిలోని పోవా ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఉరుకూటి (చందు), వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ ఆలయానికి వెళ్లి, పూజలు చేశారు. అనంతరం పంచవటిలో పలువురి నివాసాలకు వెళ్లి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి వివరాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర ప్రధానకార్యదర్శి సంద్రాన నూకరాజు, నేలపాటి సత్యవతి, గొంతిన సత్యవతి, నంబారు రాజు, పోవా అధ్యక్షుడు చిన్నారావు, ప్రతినిధులు మురళి, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతిమ విజయం కార్మికులదే..


దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: ఉక్కు సంకల్పంతో కార్మికులు నిరివ్రామంగా చేస్తున్న పోరాటంలో అంతిమ విజయం కార్మికులనే వరిస్తుందని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 1059వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఉక్కు నిర్వాసితులు, సంస్థకు చెందిన ఎంఎంఎస్ఎం, ఎస్‌టీఎం విభాగాల కార్మికులు పాల్గొని, కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉక్కు కార్మిక వర్గం మొక్కవోని దీక్షతో నిరసన తెలియజేస్తున్నా కేంద్రప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న కార్మికులను గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా.. అంతిమ విజయం కార్మికులదేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉక్కు పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న సన్యాసిరావు, లబ్ధిదారులు

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్ పింఛన్ కానుకను రూ.3 వేలకు పెంచడంతో లబ్ధిదారులు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. 69వ వార్డు తుంగ్లాంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడారు. ఇంటికి పెద్దకొడుకులా జగన్ బాబు తమను ఆదుకుంటున్నారని ఆనందంగా తెలిపారు. తమ సంక్షేమానికి నిరంతరం తపిస్తున్న ఆయనకు కృతజ్ఞతతో క్షీరాభిషేకం చేశామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు కాకి అప్పల రెడ్డి, విరోతి రాము, అంగ బాబూరావు, వాకాడ దుర్గా రెడ్డి, వాకాడ అప్పలరాజు రెడ్డి, రాజు, మామిడి లక్ష్మి, ఎస్.అప్పలాచారి, బొడ్డు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

భౌతికశాస్త్రం ప్రయోగాల పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రెక్టార్ మధుసూదనరావు

అగనంపూడి: బీ టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోసం రూపొందించిన భౌతిక శాస్త్రం ప్రయోగాల పుస్తకాన్ని దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఆవిష్కరించారు. కళాశాల అధ్యాపకులు ఎ.సంతోష్ కుమార్, సీహెచ్.వి.రమణ, టి.లక్ష్మణరావు, ఆర్.హనుమంతురావు ఉమ్మడిగా ఈ పుస్తకాన్ని రచించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల రెక్టార్ వి.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ జె.సుధాకర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీన్లు హరగోవిందరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మానవులందరిలో అనంతమైన దైవిక శక్తి


సత్సంగంలో ప్రసంగిస్తున్న సత్యప్రకాశ్‌జీ మహరాజ్

ఉక్కునగరం: ప్రతీ మానవుడికి హనుమంతుని వంటి అనంతమైన దైవిక శక్తి ఉంటుందని బీహార్‌లోని భాగల్పూర్‌కు చెందిన కుప్పఘాట్ ఆశ్రమ గురూజీ స్వామి సత్యప్రకాశ్‌జీ మహరాజ్ అన్నారు. అయితే, ఒత్తిడితో కూడిన నేటి ఆధునిక జీవితం కారణంగా దానిని మర్చిపోయారన్నారు. ఉక్కునగరం హనుమాన్ ఆలయంలో శనివారం రాత్రి నిర్వహించిన సత్సంగ్‌లో ఆయన మాట్లాడారు. రుషి శాపం కారణంగా హనుమంతుడు తన రహస్య శక్తిని మరిచిపోగా.. జాంబవంతుడు దానిని గుర్తు చేశాడని రామాయణంలో తెలియజేశారన్నారు. అదేవిధంగా సత్సంగాలకు హాజరవడం ద్వారా వ్యక్తి తనలో ఉన్న దైవికశక్తిని గుర్తించగలరన్నారు. ఆ శక్తిని సమాజానికి, దేశానికి విజయాన్ని మరియు ఆనందాన్ని తీసుకువచ్చేందుకు ఉపయోగించగలరన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ అండ్ ఆర్ట్స్ ఎగ్జిబిషన్


ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ

ఉక్కునగరం: స్థానిక శ్రీప్రి వరల్డ్ పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ అండ్ ఆర్ట్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విద్యార్థులు రూపొందించిన చంద్రయాన్-3, రోవర్ లేండింగ్, ఆర్టిఫిషియల్ రోబోటిక్స్, స్టీమ్ టు ఎలక్ట్రికల్ కన్వర్షన్, బ్లైండ్ మ్యాన్ స్టిక్, టంగ్ కంట్రోల్ వీల్ చైర్ తదితర మోడల్స్ ఆలోచింపజేశాయి. అంతకు ముందు అనకాపల్లి డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవోలు జి.సాయి శైలజ, ఎం.దివాకర్, వైజాగ్ ప్రొఫైల్స్ అధినేత వి.వి.కృష్ణారావు, పాఠశాల డైరెక్టర్ పి.సుశీలారాణి, ఈడీ కె. మేఘన, చీఫ్ ప్రిన్సిపాల్ శ్రీధర్‌బాబు, ప్రిన్సిపాల్ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

విశాఖ సిటీ/ కూర్మన్నపాలెం: విశాఖలో బెల్టు షాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ త్రినాథరావు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో జరిగిన ఈ తనిఖీల్లో 294 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. గాజువాక, ఆనందపురం, భీమిలి, పెందుర్తి ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. గాజువాక హైస్కూల్ రోడ్డులో ఉన్న బెల్ట్‌షాప్‌లో 39 క్వార్టర్ బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. అలాగే ..దువ్వాడ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలోని ఒక షాపుపై దాడులు చేసి 59 బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు దువ్వాడ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. 88వ వార్డు మంగళపాలెం జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీకి చెందిన చీకటి బాలత్రిపుర సుందరి బడ్డీ కొట్టులో అక్రమంగా మద్యం బాటిల్స్ విక్రయిస్తున్నారన్న సమాచారం అందుకున్న పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆమె వద్ద 59 మద్యం బాటిళ్లను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సెయిల్‌లో విలీనానికి వినతి


సెఫీ చైర్మన్‌కు వినతిపత్రం అందిస్తున్న సీ నాయకులు

ఉక్కునగరం: విశాఖ స్టీల్‌ప్లాంట్, ఎన్ఎండీసీ నగర్‌నాగర్ స్టీల్‌ప్లాంట్లను సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా సెయిల్‌ను బహుళార్థక కర్మాగారంగా తీర్చిదిద్దాలని ఉక్కు అధికారుల సంఘం (సీ) నాయకులు కోరారు. న్యూఢిల్లీలో శనివారం నిర్వహించిన స్టీల్ ఎగ్జిక్యూటివ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సెఫీ) సమావేశానికి సీ అధ్యక్షుడు కాటం చంద్రరావు, ఉపాధ్యక్షుడు చంద్ర వెంకటేశ్వరరావు హాజరయ్యారు. సమావేశంలో వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఉక్కు ఉత్పత్తి లక్ష్యం 300 మిలియన్ టన్నులు చేరడానికి ఈ విలీనం దోహదపడుతుందన్నారు. ఈ మేరకు సెఫీ చైర్మన్ ఎం.కె. బంచోర్‌కు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో సెఫీ ప్రధాన కార్యదర్శి మాలిక్, వివిధ ఉక్కు కర్మాగారాల అధికారుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సోషల్ సైన్సెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి


సదస్సులో పాల్గొన్న మాజీ డీజీపీ ఆంజనేయరెడ్డి

సీతంపేట: పోస్టు గ్రాడ్యుయేషన్‌లో హిస్టరీలో విద్యార్థుల రిజిస్ట్రేషన్లు తగ్గుముఖం పట్టాయని, ఇది విభాగాల మూసివేతకు దారితీసే ప్రమాదముందని మాజీ డీజీపీ సి.ఆంజనేయరెడ్డి అన్నారు. లంకపల్లి బుల్లయ్య కళాశాలలో శనివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ రెండురోజుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ప్రతి సబ్జెక్టు తనదైన అవసరానికి ఉపయోగపడుతుందని, యూనివర్సిటీలో ఏ విభాగాన్ని మూసి వేయవద్దని ఏయూ ప్రొఫెసర్ సంపత్‌ను కోరారు. అలాగే నగరంలో సోషల్ సైన్సెస్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలని కోరారు. బుల్లయ్య కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ జి. మధుకుమార్ మాట్లాడుతూ కళాశాల గోల్డెన్ జూబ్లీ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 46వ వార్షిక సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రను ప్రొఫెసర్ వకులాభరణం రామకృష్ణ సభకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా సావనీర్‌ను ఏయూ వైస్ చాన్సలర్ కె.సమత ఆవిష్కరించారు. విశాఖ నగర చరిత్ర, సంస్కృతి, పేరు, మూలాలను ఆమె వివరించారు. సదస్సులో దేశవ్యాప్తంగా 50 మంది ప్రతినిధులు, 100 మంది పరిశోధకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీహెచ్‌సీ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరెడ్డి, ప్రొఫెసర్ కేసీ రెడ్డి, ప్రొఫెసర్ ఎస్.మురళీమోహన్, డాక్టర్ జె.కృష్ణ ప్రసాద్‌బాబు, ప్రొఫెసర్ మల్లి, గాంధీ, అజీజ్, రూపవాణి, బుల్లయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీఎస్‌కే చక్రవర్తి, శ్రీకాంత్, జె.లక్ష్మణబాబు, సోషల్ సైన్స్ హెడ్ శరత్‌కుమార్ పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల సత్తా

మురళీనగర్: కంచరపాలెం పాలిటెక్నిక్ కాలేజీలో ఇటీవల చెన్నైకు చెందిన గ్రీన్ ఎనర్జీ ఇనీషియేటివ్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో కళాశాల బాలికలు సత్తా చాటారు. టీపీవో ఎం.హరిబాబు పర్యవేక్షణలో ఈ కంపెనీ నిర్వహించిన రాత పరీక్ష, మౌఖిక పరీక్ష ప్రతిభ చూపిన 8 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సివిల్ విభాగం నుంచి వై.భవాని, జి.పూజితరెడ్డి, మెకానికల్ విభాగం నుంచి అల్లు కరుణ, ఎం.యోగేశ్వరి, వి.సాయివెన్నెల, లంకా సీరజ, ఎం.దేవ హర్షిణి, లాలం శృతి ఉద్యోగాలు పొందారు. వీరికి రూ.3.30 లక్షల వార్షిక ప్యాకేజీని కంపెనీ చెల్లిస్తుంది. కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగాలు పొందిన వారికి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నారాయణరావు నియామకపత్రాలు అందించారు.

అంతటా పింఛన్ల పండగ

లబ్ధిదారుల కళ్లలో ఆనందం


68వ వార్డులో లబ్ధిదారుకు కొత్త పెన్షన్ అందిస్తున్న గుడివాడ లతీష్


77వ వార్డు సచివాలయం వద్ద పెన్షన్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి


లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న కార్పొరేటర్ భూపతిరాజు సుజాత


కార్యక్రమంలో పాల్గొన్న పింఛన్ లబ్ధిదారులు


అక్కిరెడ్డిపాలెంలో వితంతు పింఛన్ అందిస్తున్న వలంటీర్ రేవతి


72వ వార్డులో లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న వాసు

గాజువాక: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయంతో పింఛన్‌దారులకు సంక్రాంతి ముందుగానే వచ్చిందని 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత అన్నారు. పెంచిన పింఛన్ల నగదును వార్డులో లబ్ధిదారులకు శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ నగదును రూ.3వేలకు పెంచారన్నారు. దీంతో వార్డులో కొత్తగా పింఛన్ పొందిన 260 మందితో పాటు ఇప్పటికే పింఛన్లు పొందుతున్న 1640 మంది రూ.3వేల చొప్పున పింఛన్లు అందుకుంటున్నారని పేర్కొన్నారు. పింఛన్ పెరగడంతో లబ్ధిదారులందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు నాయకులు రామకృష్ణరాజు, అలీ, సంతోష్, కంది పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

68వ వార్డులో..

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు పరిధిలో 10మందికి కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. మిందిబస్ స్టాప్ వద్ద వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు.

- అక్కిరెడ్డిపాలెంలో వలంటీర్ వి.రేవతి లబ్ధిదారు టి.కమలకుమారికి వితంతు పింఛన్ రూ.3 వేలను అందజేశారు.

72వ వార్డులో..

గాజువాక: వైఎస్సార్ పింఛన్ కానుకను 72వ వార్డులో లబ్ధిదారులకు ఆ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. వార్డులోని సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో ఆయనకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

76వ వార్డులో..

పెదగంట్యాడ: వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా కొత్తగా మంజూరైన పెన్షన్లను మండలంలో శనివారం జోరుగా పంపిణీ చేశారు. 76వ వార్డు రామచంద్ర నగర్‌లో వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు దొడ్డి రమణ పలువురు లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు. కార్యక్రమంలో షావుకారి శరత్‌కుమార్, ఆనంద్, రమేష్, దుర్గారావు పాల్గొన్నారు.

77వ వార్డులో..

77వ వార్డు పరిధిలో కొత్తగా మంజూరైన వైఎస్సార్ పెన్షన్ కానుకను కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి శనివారం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ వార్డు పరిధిలో మొత్తం 1510 మంది లబ్ధిదారులకు రూ.45,30,000 పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీ రెడ్డి, శివకుమార్, నన్నా, సూర్యనారాయణ, కురం అప్పారావు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

88వ వార్డులో..

అగనంపూడి: 88వ వార్డు మంగళపాలెంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గండ్రెడ్డి కనకమహాలక్ష్మి నాయుడు పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జేసీఎస్ క్లస్టర్ కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, క్లస్టర్ అధ్యక్షుడు బొడ్డ గోవింద్, సచివాలయ కన్వీనర్లు మడక నరసింగరావు, వారధి రాజు, శ్యామ్, బాబూరావు, చిట్టెమ్మ, నాయుడు పాల్గొన్నారు.

- కాపు జగ్గరాజుపేటలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో గండ్రెడ్డి కనకమహాలక్ష్మినాయుడు, రామచంద్రరాజు, సచివాలయ కన్వీనరు నమ్మి ప్రసాద్, మాడిశ అప్పలరాజు, గుంట్ల లక్ష్మి, సీనియర్ నాయకులు దాడి నూకరాజు, సోషల్ మీడియా కో కన్వీనర్ బోడి వెంకటేష్ పాల్గొన్నారు.
- 85వ వార్డు పెదమడకలో నిర్వహించిన కార్యక్రమంలో వార్డు సచివాలయ కన్వీనర్ గెద్దాడ సత్యవతి తదితరులు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దువ్వాడ రైల్వే స్టేషన్ కన్సల్టెన్సీ సభ్యుడు కొలిపాక అప్పారావు, గృహ సారథులు పల్లా అప్పారావు, వాసు, సెసెట్టి సత్యనారాయణ, చిన్నతల్లి, రమణమ్మ పాల్గొన్నారు.
- 79వ వార్డు లంకెలపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు పెన్షన్లు అందజేశారు. సీనియర్ నాయకులు సుందరపు అప్పారావు, వార్డు యూత్ అధ్యక్షుడు కర్రి నరసింగరావు, సచివాలయ కన్వీనర్లు యలమర్తి వెంకటరావు, కాతా పార్వతి, దిగుమర్తి కాశీరావు పాల్గొన్నారు.


76వ వార్డు రామచంద్రనగర్‌లో పెన్షన్లు పంపిణీ చేస్తున్న దొడ్డి రమణ


88వ వార్డులో పింఛన్లు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గండ్రెడ్డి కనకమహాలక్ష్మినాయుడు